క్లుప్తంగా

టీజీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ధర్పల్లి: తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ) సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీజీబీ రాష్ట్ర చైర్మన్ శోభ కోరారు. ధర్పల్లిలో తెలంగాణ గ్రామీణ బ్యాంకును నూతన భవనంలోకి మార్చడంతో ఆమె శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధర్పల్లిలో టీజీబీ బ్యాంక్ ఏర్పాటు చేసి 8 సంవత్సరాలు పూర్తి చేసుకుని వినియోదారులకు సేవలు అందించడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఇన్సూరెన్స్ కట్టి ప్రమాదవశాత్తు మృతిచెందిన బాధిత కుటుంబాలకు బీమా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే డ్వాక్రా మహిళలకు రూ. 30 కోట్ల చెక్కును అందజేశారు. ఎంపీపీ సారిక హనుమంత్ రెడ్డి, ఆర్ఎం నవీన్ కుమార్, నాబార్డ్ డీఎం ప్రవీణ్ కుమార్, ఎల్‌డీఎం అశోక్ జవాన్, ధర్పల్లి మేనేజర్ విరంచిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



ఇందల్వాయి: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య, పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. మండలంలోని వెంగల్‌పాడ్, ఎల్లారెడ్డిపల్లె, తిర్మన్‌పల్లి, లోలం గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. మిషన్ భగీరథ లబ్ధిదారుల సర్వే, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ తొందరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి, సకాలంలో పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవోఅనంత్‌రావు,పంచాయతిసిబ్బంది ఉన్నారు.

జిల్లా రెడ్‌క్రాస్‌కు అవార్డులు



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా రెడ్‌క్రాస్ శాఖకు వివిధ అంశాల మీద అవార్డులు వచ్చాయి. ఉత్తమ రక్తదాతగా పి పురుషోత్తంరెడ్డి, ఉత్తమ మోటివెటర్‌గా స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించిన ప్రభుత్వరంగ విభాగంలోని పీఆర్టీయూ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నిశిత డిగ్రీ కళాశాల డైరెక్టర్ విజయబాబు(రాజు)కి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అవార్డులు అందజేశారు. నిజామాబాద్ జిల్లా రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకుకు ఉత్తమ బ్లడ్‌బ్యాంకు అవార్డు అందజేశారు. రాష్ట్ర రెడ్‌క్రాస్ అధ్యక్షుడు అజయ్‌మిశ్రా, హెల్త్ సెక్రెటరీ క్రిస్టినా జడ్‌చోంగ్తూ, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, నిజామాబాద్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, జిల్లా కోశాధికారి కరిపే రవీందర్ పాల్గొన్నారు.

ఘనంగా చేగువేరా జయంతి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శుక్రవారం చేగువేరా జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నగర అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ కూడా ప్రపంచ పోరుడు చేగువేరా జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు. ఆజాద్, సంతోష్, సాయి, ఆశీర్వాదం, శివ పాల్గొన్నారు.

ముగిసిన టీటీసీ శిక్షణ శిబిరం



నిజామాబాద్‌అర్బన్: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్, క్రాఫ్ట్ మ్యూజిక్, ఆర్ట్స్ విభాగంలో 42 రోజుల పాటు ఈ శిక్షణ శిబిరం నిర్వహించారు. సుమారు 400 మంది అభ్యర్థులు హాజరయ్యారు. కోర్సు డైరెక్టర్లుగా సాయారెడ్డి, వాసుదేవరావు వ్యవహరించారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు వారి నైపుణ్యాలను పెంపొందించి వివిధ రకాల ప్రదర్శన చేపట్టారు. ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందజేశారు.

జీసీడీవోను రిలీవ్ చేయండి

నిజామాబాద్‌అర్బన్: ఇటీవల జీసీడీవో బాధ్యతల నుంచి తప్పించిన వనితను త్వరగా రిలీవ్ చేయాలని యూటీఎస్ నాయకులు కోరారు. శుక్రవారం వారు జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్‌ను కలిసి విన్నవించారు. ఆదేశాలు రాగనే రిలీవ్ చేస్తామని డీఈవో పేర్కొన్నారు.

మందకొడిగా కుళాయిల సర్వే

- రెండు వారాలుగా సాగుతున్నా.. వివరాల సేకరణ అంతంతే
- అధికారులకు సహకరించని ప్రజలు

నిజామాబాద్‌నాగారం: నగరంలో ఇటీవల మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో ఇంటింటికీ కుళాయిల సర్వేను మున్సిపల్ అధికారులు చేపట్టారు. కుళాయిల కనెక్షన్లు అక్రమమా.. సక్రమమా అనే వివరాలతోపాటు ఇతర సమాచారాన్ని ప్రజల నుంచి అధికారులు సేకరిస్తున్నారు. కానీ ఇప్పటికే 15 రోజులు సర్వే చేస్తున్నా.. సమాచార సేకరణ అంతంత మాత్రమే జరిగినట్లు తెలుస్తోంది. సర్వేకు వెళ్లిన ఉద్యోగులకు ప్రజల నుంచి పూర్తిస్థాయిలో సమాచారం రావడం లేదని చర్చించుకుంటున్నారు.

నగరంలోని 60 డివిజన్లలో..

నిజామాబాద్ నగరంలో 60 డివిజన్లు ఉండగా.. 80వేల కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇందులో 9విలీన గ్రామాలున్నాయి. నగరంలో అధికారికంగా 20వేల మంచినీటి కుళాయి కనెక్షన్లు ఉన్నాయని అధికారులు తెలిపారు. అనధికారంగా మరో 12వేలకు పైగా కనెక్షన్లు ఉన్నట్లు అంచనా వేశారు.



నగరంలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

అయితే పక్కాగా లెక్క తీయడానికి సర్వే చేస్తున్నారు. ఒక్కో డివిజన్‌కు ప్రత్యేక అధికారితో పాటు వీఆర్ఏలు అసిస్టెంట్‌లు, ఇద్దరు మెప్మా ఆర్పీలతో ప్రతినిత్యం నగరంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్నారు. నల్ల కనెక్షన్ ఉన్నా, లేకున్నా వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

మైనారిటీ ప్రాంతాల్లో ఇబ్బందులు..

సర్వేకు వెళ్లిన ఉద్యోగులకు మాత్రం పూర్తిస్థాయిలో సమాచారం లభించడం లేదంటున్నారు. ముఖ్యంగా మైనారిటీ ప్రాంతాల్లో సర్వే చేయడానికి నానా ఇబ్బందులు పడుతున్నామని ఉద్యోగులే చర్చించుకోవడం గమనార్హం. సరైనా సమాచారం రాకపోవడంతో సర్వే వివరాలు పక్కాగా ఉంటాయా లేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 15 రోజులుగా సర్వే కేవలం 30శాతం వరకే పూర్తయిందని అధికారులు చెబుతున్నారు. మరో 6రోజుల్లో మిగత సర్వే ఏ విధంగా పూర్తి చేస్తారో తెలియాల్సి ఉంది. ఏదిఏమైనా సర్వేతో నీటి కుళాయి కనెక్షన్లు అక్రమా... సక్రమా లెక్క తేలితేనే మున్సిపాలిటీ ఆదాయం సమకూరే అవకాశాలు ఉన్నాయి.

“ సర్వే పక్కాగా జరుగుతోంది..

నగరంలో నీటి కుళాయి కనెక్షన్ల లెక్క తేల్చడానికి కమిషనర్ ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా సర్వే పక్కాగా జరుగుతుంది. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న విలీన గ్రామాల్లో సర్వేతో ఇబ్బందులు లేవు. మున్సిపాలిటీలో ఇబ్బందులు ఏర్పడుతున్నా, పక్కాగా సర్వే పూర్తి చేయడానికి అందరు శ్రమిస్తున్నారు.

– మురళిమోహన్, ఇంజినీరింగ్ సెక్షన్ ఈఈ

ఈ–పాస్ మిషన్‌తోనే ఎరువులు విక్రయించాలి

సిరికొండ: విత్తన దుకాణాదారులు (డీలర్లు) ఈ–పాస్ మిషన్ ద్వారానే రైతులకు ఎరువులు విక్రయించాలని వ్యవసాయ శాఖ నిజామాబాద్ రూరల్ ఏడీఏ ప్రదీప్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంతో పాటు కొండూర్, రావుట్ల, మైలారం గ్రామాల్లో గల విత్తనాలు, ఎరువుల దుకాణాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. నాసిరకం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అమ్మవద్దని డీలర్లకు ఆయన సూచించారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయించవద్దన్నారు. ఏవో వెంకటేష్ ఉన్నారు.

డిచ్‌పల్లి: డీలర్లు ఈ–పాస్ మిషన్ ద్వారానే రైతులకు ఎరువులు విక్రయించాలని ఏవో రాంబాబు సూచించారు. మండలంలోని విత్తన, ఎరువుల విక్రయ దుకాణాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. డీలర్లు రైతులకు అమ్మే విత్తన రకములు, కంపెనీ, లాట్ నెంబరు, కొనుగోలు చేసిన రైతు



సిరికొండ మండలంలో రికార్డులను పరిశీలిస్తున్న ఏడీఏ ప్రదీప్ కుమార్

వివరాలను విత్తన అమ్మకం రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. రైతులు ఎరువుల కొనుగోలుకు వచ్చినప్పుడు ఆధార్‌కార్డు తప్పనిసరి గా తమ వెంట ఉంచుకోవాలని సూచించారు. మన గ్రోమోర్ సెంటర్‌లో ఎరువుల వివరాలను తనిఖీ చేసి ఈ–పాస్ మిషన్, భౌతికంగా ఉన్న ఎరువుల బస్తాలను సరిచూశారు.

మిషన్ భగీరథ సర్వేను సక్రమంగా నిర్వహించాలి

డిచ్‌పల్లి: మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను సక్రమంగా నిర్వహించాలని నిజామాబాద్ డీఎల్‌పీవో శ్రీనివాస్ సూచించారు. మండలంలోని ముల్లంగి (ఐ) గ్రామంలో శుక్రవారం చేపట్టిన సర్వేను డీఎల్‌పీవో పర్యవేక్షించారు. పలు వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా ప్రతి వ్యక్తికి రోజుకు 100లీటర్ల చొప్పున, ఒక ఇంటిలో ఎంత మంది ఉన్నా సుమారు 500ల లీటర్ల నీటిని పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. పది రోజుల పాటు సర్వే నిర్వహించి నీటి సరఫరాలో ఎదురవుతున్న లోటుపాట్లు గుర్తించి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. అలాగే యానంపల్లి,



ముల్లంగిలో సర్వేను పర్యవేక్షిస్తున్న డీఎల్‌పీవో

సుద్దపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ సర్వేను డిచ్‌పల్లి ఎంపీవో శ్రీనివాస్ పరిశీలించారు. వాస్తవ వివరాలను సేకరించి యాప్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

పారిశుధ్య పనుల పరిశీలన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని 22వ డివిజన్ వినాయక్ నగర్‌లో పారిశుధ్య పనులను శుక్రవారం మేయర్ దండు నీతూకిరణ్ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, విధిగా మురుగు కాలువలు శుభ్రం చేయాలని, ఇంటింటికీ తిరుగుతూ చెత్తను సేకరించాలని సిబ్బందికి సూచించారు. వినాయక్ నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించి ప్రజలకు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. మున్సిపల్ శానిటేషన్ జోన్ 2 కార్యాలయంలో కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా మెరుగైన సేవలు అందించాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.

సంక్షిప్తం

ఎల్‌వోసీ అందజేత



సుభాష్‌నగర్: నగరంలోని వినాయక్‌నగర్‌కు చెందిన ధర్మవీర్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. వైద్య చికిత్స కోసం నిజామాబాద్‌అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శుక్రవారం హైదరాబాద్‌లో ధర్మవీర్ కుటుంబానికి రూ.1.75లక్షల ఎల్‌వోసీని అందజేశారు.

ధర్పల్లిలో వైద్య శిబిరం

ధర్పల్లి: మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి సుశాంత్‌రెడ్డి, వైద్యులు శిల్ప, పరీక్షిత్, శశిధర్ ఉన్నారు.

కేర్ డిగ్రీ కళాశాలలో కొత్త కోర్సులు



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు బీబీఏ, బీసీఏ గ్రూపులకు ఏఐసీటీఈ అనుమతి ఇచ్చిందని కళాశాల డైరెక్టర్ సరా ల సుధాకర్ పేర్కొన్నారు. కళాశాలలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపాల్ బాలకృష్ణ సందేశ్, కొయ్యాల శంకర్,సందీప్, విజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వసూళ్లకు పాల్పడడం సరికాదు

నిజామాబాద్‌అర్బన్: బీర్కూర్ మండలానికి చెందిన బాలరాజు అనే వ్యక్తి పీడీఎస్‌యూ పేరుతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని విద్యాసంస్థలు, హాస్టళ్లలో బ్లాక్‌మెయిల్ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడటం సరికాదని, అలాంటి వ్యక్తిని తరిమికొట్టాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ అన్నారు. నగరంలో శుక్రవారం సమావేశంలో ఆయన మాట్లాడారు. అతడితో పీడీఎస్‌యూకు సంబంధం లేదన్నారు. డబ్బులు అడిగితే మాకు సమాచారం ఇవ్వాలని లేదా పోలీసులకి ఫిర్యాదు చేయాలన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కోటగల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నూతన విద్యార్థులకు శ్రీరామ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ రామ్మోహన్, కాంప్లెక్స్ హెచ్ఎం వాసుదేవరావు, హెచ్ఎం రామచంద్ర గైక్వాడ్, ఉపాధ్యాయులు దయానంద్, శివలీల, సుజాత, అమరావతి, సరిత పాల్గొన్నారు.

టీఎస్‌జీవో రాష్ట్ర ప్రతినిధులకు సన్మానం



సుభాష్‌నగర్: హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన టీఎస్‌జీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ముజీబ్‌ను (కో ఆప్షన్) ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ముజీబ్‌తోపాటు రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌ను జిల్లా సంఘం తరపున ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, కార్యదర్శి నేతికుంట శేఖర్, పోల శ్రీనివాస్, సతీష్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, నాయకులు దినేష్ బాబు, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, ఉమా కిరణ్ పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన అధ్యాపకులకు..

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అధ్యాపకులు తౌసిఫ్ హైమద్, శ్రీనివాస్‌రెడ్డి, లత ఇటీవల డాక్టరేట్ అందుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం వారిని సన్మానించారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

మోపాల్: భీంగల్ మండలంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో విద్యార్థినులకు శుక్రవారం పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయురాలు వాసవి, కాంగ్రెస్ నాయకులు గుడి సుధాకర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికురాలి పర్సు అందజేత

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద దీపికా రాణి అనే ఉపాధ్యాయురాలు శుక్రవారం ఒక ఆటోలో గంగాస్థాన్ వరకు వెళ్లి బస్సు ఎక్కింది. కానీ ఆటోలో ఆమె తన పర్సు, ఇతర వస్తువులు మర్చిపోయింది. వెంటనే ఆమె ట్రాఫిక్ పోలీసులను సంప్రదించగా, వారు ఆటోను గుర్తించారు. పర్సు, పేపర్లను మూడో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాల్సిందిగా ఆటో డ్రైవర్‌కు వారు సూచించారు. దీంతో డ్రైవర్ వాటిని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

నేషనల్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక



నిజామాబాద్‌అర్బన్: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు నగరంలోని ఆ ర్చిడ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని మహతి ఎంపికైంది. ఈ సందర్భంగా శుక్రవారం తన కార్యాలయంలో డీఈవో దుర్గాప్రసాద్ విద్యార్థిని మహతిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ క్రాంతి తదితరులు ఉన్నారు.

సమాచారం..

నేడు నగరంలో కరెంట్ కోత

నిజామాబాద్‌నాగారం: నగరంలోని బోర్గాం 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపట్టనుండటంతో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ టౌన్ 1, 2, 3 అధికారులు ఆర్.చంద్రశేఖర్, తోటరాజశేఖర్, వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ హౌస్, తిలక్ గార్డెన్, దుబ్బ, మిర్చి కాంపౌండ్, వినాయక నగర్, బోర్గం, దుబ్బ, న్యూ కలెక్టర్ ఆఫీస్, ముబారక్ నగర్, సుభాష్ నగర్, అర్సపల్లి, న్యూ హౌసింగ్ బోర్డు, గూపన్‌పల్లి, ముబారక్‌నగర్ ఉప కేంద్రాల్లో నేడు ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌నాగారం: ఇటీవల విడుదలైన ఎస్సెస్సీ, ఇంటర్, నీట్, ఐఐటీ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, అవార్డులు ప్రదానం చేయనున్నట్లు ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగదీశ్వర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్‌గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 30లోపు మార్కుల మెమో జిరాక్స్, చిరునామా, గోత్రం, ఫోన్‌నెంబర్, ఆధార్‌జిరాక్స్, రెండు పాస్‌పోర్టులు జగదీష్, ప్రభునివాస్, ఇ.నెం.5. 6.348/2, సరస్వతినగర్ రోడ్‌నెం.1,కు పంపించాలన్నారు. వివరాలకు 92900 95825, 7670 9 38545, 94917 42036 సంప్రదించాలన్నారు.

20న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఈ నెల 20న ఉదయం 11.00 గంటలకు నిర్వహించనున్నట్లు కమిషనర్ మంద మకరందు ఒక ప్రకటనలో తెలిపారు. మేయర్ నీతూకిరణ్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. సమావేశానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సహా తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

మండలాల్లో సైతం విద్యుత్‌శాఖ ప్రజావాణి

నిజామాబాద్ నాగారం: విద్యుత్శాఖ సీఎండీ ఆదేశాల మేరకు జిల్లాలోని మండల కేంద్రాలు, ఏడీఈ కార్యాలయం, ఈఆర్వో సెక్షన్, డివిజన్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని విద్యుత్ శాఖ ఎస్సీ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



డిచ్‌పల్లి: ఒక వ్యక్తి చేసే రక్తదానం ప్రాణాపాయంలో ఉన్న మరొకరికి ప్రాణదానం చేస్తుందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి (డీఎంహెచ్‌వో) తుకారాం రాథోడ్ అన్నారు. మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సూర్య ఆరోగ్యసంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎంహెచ్‌వో హాజరై, మాట్లాడారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేయడాన్ని అలవాటు చేసుకుంటే అది అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతుందన్నారు. సూర్య ఆరోగ్యసంస్థ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ చైర్మన్ ఉదయ సూర్య భగవాన్ చేకూరి, సంస్థ ప్రతినిధులు రామకృష్ణ, నాగేశ్వరరావు, రాజేంద్రకుమార్ విక్రమ్, ప్రశాంత్, కోఆర్డినేటర్ వినోద్, డీపీఎం సుధాకర్, వాసుబాబు పాల్గొన్నారు.

నేటి చిత్రం..



కలెక్టరేట్ మూలమలుపు సమీపంలో నిలిచిన మురికినీరు

మురికినీటిని తొలగించరూ..

నగరంలోని కలెక్టరేట్ మూలమలుపు సమీపంలోని కల్వర్టు వద్ద మురికినీరు నిలిచిపోయి, దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిలువ ఉండడంతోపాటు చుట్టూ పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీరు ప్రవహించేటట్లుగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

అర్బన్ నియోజకవర్గానికి నిధులివ్వండి

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. హైదరాబాద్‌లో తెలంగాణ సచివాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును శుక్రవారం ఎమ్మెల్యే ధన్‌పాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనను సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం అర్బన్ నియోజకవర్గంలోని పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా నియోజకవర్గంలో నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల మరమ్మతులకు మొత్తం రూ.3.25కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, వైద్యుల కొరత లేకుండా చూడాలని, వెంటనే వైద్యులు, నర్సులు, ఇతర విభాగాల్లో ఖాళీగా ఉన్న



మంత్రి జూపల్లికి వినతిపత్రం అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఇతర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాగా ఈ అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

ఉద్యమకారులకు స్థలం ఇవ్వాలి



సుభాష్‌నగర్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు 250 గజాల చొప్పున స్థలాన్ని ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిందని, ఆ హామీని నెరవేర్చాలని ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి డిమాండ్ చేశారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిగా శ్రీనివాస్‌గౌడ్, కన్వీనర్‌గా అబ్బి ప్రగతి కుమార్, అధికార ప్రతినిధిగా కిరణ్‌ను ఎన్నుకున్నారు. శ్రీనివాస్, గంగారాం, సాయికిరణ్ ఉన్నారు.

ఆధ్యాత్మికం

సారంగాపూర్ ఆశ్రమంలో రామార్చన



నిజామాబాద్‌రూరల్: సారంగాపూర్‌లోని రామ్ ప్రియదాస్ మహారాజ్ ఆశ్రమంలో శుక్రవారం రామార్చనను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయోధ్య నుంచి భారీ సంఖ్యలో సాధువులు తరలిరాగా రామనామ స్మరణతో ఆశ్రమ ప్రాంగణం మార్మోగింది. మౌని మహారాజ్, శాస్త్రి మహారాజ్, మంగళ్ దాస్ మహారాజ్ భక్తులకు ఆశీర్వచనం అందించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సిడ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,400	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	66,780	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	35	50	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	90
జీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నినుకాయ	90	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	80	గోబిపువ్వు	25	50
వంకాయ	35	60	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	50	80
మెంతికూర	70	100	చామగడ్డ	50	80
కొత్తిమీర	120	150	గోరుచిక్కుడు	80	100
పుదీనా	70	100	చిక్కుడుకాయ	60	120
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.50, 01.45, 4.40,7.35,10.30
స్క్రీన్-2	హరోంహర(తెలుగు)-1.40 ,7.30,10.30 నీ దారే నీ కథ(తెలుగు)- 4.45
స్క్రీన్-3	మహారాజా(తెలుగు)-10.40,4.45, 10.40 - ఇంద్రనీ(తెలుగు)-1.30 మ్యూజిక్ షాప్ మూర్తి(తెలుగు)-7.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	హరోంహర(తెలుగు)-10.45,7.25, 10.40 ఇన్‌సైడ్-2(3డీ ఇంగ్లీష్) -2.00 మహారాజా(తెలుగు)-4.20
స్క్రీన్-2	ఇన్‌సైడ్ అవుట్-2(3డీ ఇంగ్లీష్)-11.25 5.00 మనమే(తెలుగు)-1.45,7.20, 10.35
స్క్రీన్-3	మహారాజా(తెలుగు)-10.45 10.40 మ్యూజిక్‌షాప్ మూర్తి (తెలుగు)- 1.50 హరోంహర(తెలుగు)-4.40 నీ దారే నీ కథ(తెలుగు) -7.55
స్క్రీన్ -4	చందు చాంపియన్(హిందీ)-10.15,1.25,7.20,10.30 ముంజె (హిందీ)- 4.35
దేవి	మహారాజా (తెలుగు)
నటరాజ్	చందు చాంపియన్(హిందీ)
విజయ్	హరోంహర(తెలుగు)